
JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | ఆదివారం 21-06-2026
Medchal - Malkajgiri | Sunday 21-06-2026
Follow: jayabherinews
సంపుటి : 03 | సంచిక : 20
పేజీలు : 8 | వెల : 5
Vol. 03 | Issue 20 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com

## రెండేళ్లు రైతన్నలు ధైర్యంగా ఉండండి

# మళ్లీ కేసీఆర్ వస్తాడు

- రైతు కుటుంబానికి కేటీఆర్ భరోసా !
- పంటలు కొనుగోలు చేయకుంటే కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుకోండి - కేటీఆర్
- కాంగ్రెస్ నాయకులను ఎక్కడికి అక్కడ నిలతీయండి
- కానీ ఆత్మ స్థైర్యం కోల్పవద్దు
- ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన హత్యలే
- ఒక్కొక్క రైతన్నను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటాడు
- కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం అస్తవ్యస్తమైంది.. సంక్షోభంలో కురుకుపోయింది
- ప్రాణాలు తీసుకుని కుటుంబాలను అనాధలు చేయవద్దు
- 2 సంవత్సరాల తర్వాత మేము మీకు అండగా ఉంటాము
- అప్పటిదాకా కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూనే ఉంటాము పోరాడుతూనే ఉంటాము
- ఆదిలాబాద్ లో జొన్న పంట కొనుగోలు చేయకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న పాండురంగ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్
- పాండురంగ కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సాయం అందజేత
- పాండురంగ కుటుంబానికి 25 లక్షల తక్షణ ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలి
- పాండురంగ పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

...మిగతాది 2 లో

## మెట్రో రెండో దశపై కేంద్రానికి సీఎం మరో లేఖ

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాలపై త్వరితగతిన పరిష్కారం లభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేసే బాధ్యతను కిషన్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి




జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలను తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టును మరింత విస్తరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. మెట్రో రెండవ దశ, ఇతర పెండింగ్ అంశాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ఈ పరిస్థితుల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి నేడు (జూన్ 20) మరో లేఖ రాశారు. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (IRFC) ఫైనాన్సింగ్‌కు సంబంధించిన కీలక అంశాలపై చర్చించేందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఒక ప్రత్యేక భేటీని ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి తన లేఖలో కిషన్ రెడ్డిని కోరారు. గతంలో, అంటే జూన్ 16న కూడా తాను ఇదే విషయంపై ఒక లేఖ రాశానని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ లేఖలో హైదరాబాద్ మెట్రో రైల్‌కు

...మిగతాది 2 లో

## యోగ రాజధానిగా అమరావతి



- చంద్రబాబు కర్మయోగి
- ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ ప్రశంసలు

జయభేరి, అమరావతి :

అమరావతి వేదికగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యోగా కేవలం ఒక వ్యాయామ విధానం మాత్రమే కాకుండా భారతదేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు పెరుగుతున్న ఆదరణ భారతీయ

...మిగతాది 2 లో

## రిజిస్ట్రేషన్లు బంద్

- సర్వర్ నిర్వహణ పనులు
- ఆన్‌లైన్ సేవలు ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని వెల్లడించింది

జయభేరి, హైదరాబాద్, జూన్ 20 :




ఇళ్లు, స్థలాలు కొనుగోలు చేసే వారితో పాటు రిజిస్ట్రేషన్ పనుల కోసం ఎదురుచూస్తున్న సాధారణ ప్రజలకు రాష్ట్ర స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఒక ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. శాఖకు సంబంధించిన ప్రధాన వెబ్‌సైట్‌తో పాటు దానికి అనుబంధంగా పనిచేసే అన్ని ఆన్‌లైన్ సేవలు ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని వెల్లడించింది. సర్వర్ల ఆధునీకీకరణ, షెడ్యూల్ చేసిన సాంకేతిక నిర్వహణ పనుల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రిజిస్ట్రేషన్ల శాఖలో దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ స్థాయి సర్వర్ నిర్వహణ పనులను అధికారులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా శాఖకు సంబంధించిన ఆన్‌లైన్ సర్వర్ వ్యవస్థలు భవిష్యత్తులో మరింత సజావుగా, ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా పనిచేస్తాయి. అంతేకాకుండా

...మిగతాది 2 లో




## ఘోర ప్రమాదం

- ఆలయ పైకప్పు కూలి ఏడుగురు భక్తులు మృతి

జయభేరి, మహారాష్ట్ర :

మహారాష్ట్రలోని పర్భణీ జిల్లా యశ్వాడి హనుమాన్ టెంపుల్ వద్ద నిర్మాణంలో ఉన్న సభా మండపం శనివారం కూలిపోయింది. ఈ దుర్ఘటనలో పలువురు భక్తులు గాయపడగా, ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం. 4045 మంది శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతుండగా, సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మహారాష్ట్రలోని పర్భణీ జిల్లాలో విషాదకర ఘటన

...మిగతాది 2 లో



## రెడ్ రోడ్‌లో యోగా మహాసంగమం

- ప్రధాని మోదీ నేతృత్వంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

జయభేరి, న్యూఢిల్లీ:

భారత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు కోల్‌కతా ముస్తాబైంది. జూన్ 21న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్‌లో జరిగే ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం వహించనున్నారు. “యోగా ఫర్ హెల్తీ ఏజింగ్” అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలు నిర్వహిస్తున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది. జూన్ 21, ఆదివారం ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వేలాది మంది యోగా సాధకులు ప్రత్యక్షంగా పాల్గొనసుండగా, దేశ విదేశాల నుంచి లక్షలాది మంది వర్చువల్‌గా పాల్గొనే అవకాశం ఉంది. కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా నిర్వహించే ఈ సామూహిక యోగా కార్యక్రమంలో ప్రధాని మోదీ స్వయంగా పాల్గొని దేశ ప్రజలకు మార్గనిర్దేశనం చేయనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన యోగా సంగమ్ పోర్టల్‌కు అపూర్వ స్పందన లభించింది. ఇప్పటికే 6 లక్షలకు పైగా సంస్థలు ఇందులో నమోదు కావడం విశేషం. యోగాను ప్రజా ఉద్యమంగా మార్చే దిశగా ఇది ఒక కీలక

...మిగతాది 2 లో

# బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (TGSCPCR) ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య మరియు సక్షమ్ అంగన్‌వాడీ కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షురాలు సీతా దయాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరై, తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. బాల్య వివాహాలు ఇంకా కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్నందున, శాఖలోని ప్రతి అధికారి, సిబ్బంది వాటి నివారణకు కృషి చేసి తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. అలాగే పిల్లల రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయడం, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం, పోక్సో కేసులను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్, సమావేశంలో పాల్గొని, మహిళలు, పిల్లల సంక్షేమానికి సంబంధించిన విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు తమ అత్యుత్తమ సామర్థ్యంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకురాలు ఎన్. మోతి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారులు (DWOs), జిల్లా బాలల పరిరక్షణ అధికారులు (DCPOs), అలాగే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన, బండి అపర్ణ, కంచర్ల వందన గౌడ్, ప్రేమలత అగర్వాల్, గోగుల సారిత, బుర్కా వచన్ కుమార్ పాల్గొన్నారు.






## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 20 :**

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించేందుకు చట్టం తీసుకురావాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఒగ్గు మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం యాదగిరిగుట్ట ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. విద్యా హక్కు చట్టం అమలు చేయడంతో పాటు అనుమతులు లేని విద్యా సంస్థలను మూసివేయాలని తెలిపారు. పాఠశాలలో స్టేషనరీ వ్యాపారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నేతలు దర్శనం విజయ్ కుమార్, కర్రె చంద్రశేఖర్, మోటే శేఖర్, సురేష్, ఆత్కూరి అయిలయ్య, కాదూరి కరుణాకర్, గోపి వంశి, కర్రె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 20 :**

కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీకి సైనికులుగా పనిచేయాలని, కష్టపడ్డ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీలను నియమించారు. నాగాయపల్లి గ్రామ అధ్యక్షునిగా ధరావత్ నరేందర్, గోపాల్పూర్ గ్రామ అధ్యక్షునిగా షేక్ జహంగీర్, ములకలపల్లి గ్రామ అధ్యక్షునిగా మల్లెబోయిన కుమార్ లను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోత్పేతానికి కృషి చేయాలని, రాబోవు రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, సీనియర్ నాయకులు, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బానోతు వీరన్న నాయక్ , కిషన్ నాయక్, బాలమల్లు, గణేష్, మహేందర్, చీమల కృష్ణ, బాలు నాయక్, రవి, బాలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 20 :**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కూరెళ్ళ గురవయ్య చారి, నల్లవెల్లి పోచమ్మ లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు కోట జహంగీర్, బోరెడ్డి హనుమంతరెడ్డి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, బండారి యాదగిరి, ఎండి గౌస్, బొల్లారం జగదీష్, కూరెళ్ళ బాలకృష్ణ, గోపాల్ ,రొయ్యల మధు, బండారి శ్రీను, ఆకుల అమరేందర్, కోరెళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్ గా మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 20 :**

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలోని పాల సంఘం చైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి నాల్గవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా గుగులోతు ధూప్ సింగ్ నాయక్ వ్యవహరించగా జేరిపోతుల నరేందర్ ఆధ్వర్యంలో చైర్మన్ తో పాటు నూతన డైరెక్టర్లుగా ఇటికాల బాల నరసింహ, కూరెళ్ళ రాజాలు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాల డైరీ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సకాలంలో బిల్లులు చెల్లించేలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు .పాల ఉత్పత్తి ద్వారా సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేల్పుపల్లి సర్పంచ్ గుండా సిద్దులు, గుజ్జవాని కుంట తండా సర్పంచ్ గుగులోతు ధూప్ సింగ్ నాయక్, ఉపసర్పంచ్ ఏనుగు సిద్దులు, డైరెక్టర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాలాంజనేయ స్వామికి పూజలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ సమీపంలోనున్న రాంనగర్ లోని శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని అలంకరించి దేవస్థానం అర్చకుడు రాజమూరి హనుమేష్ చారి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. వివిధ అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విశేష దినోత్సవ సందర్భంగా స్వామివారి మూల విరాట్ ను సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## జెండా పండుగ కార్యక్రమం



**జయభేరి, దేవరకొండ :**

టి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు దేవరకొండ నియోజకవర్గం లో మరియు కట్ట కొమ్ము తండా గ్రామపంచాయతీలో దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి నేనావత్ శివనాయక్ ఆధ్వర్యంలో జండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు రూప్సింగ్ నాయక్, నల్గొండ జిల్లా ఇన్చార్జి విక్రాంత్ రెడ్డి, రాష్ట్ర అబ్జర్వర్ దేవేందర్ రెడ్డి, మరియు పార్టీ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ బంజారా విభాగపు అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ జాగృతి విభాగం సీనియర్ నాయకులు లకుమారపు మల్లయ్య , నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి బాలునాయక్ మరియు కార్యకర్తలు మేధావులు నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం నుంచి చాలామంది యువకులు మేధావులు ఆశావహులు ఈ కార్యక్రమంలో పాల్గొని లకావత్ రూప్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో జాయిన్ అవ్వడం జరిగినది.

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి సీతక్క

**జయభేరి, యాదగిరిగుట్ట :**

తెలంగాణ రాష్ట్రంలోని వర్షాలు సమృద్ధిగా పడాలని, పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమెకు అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు మంత్రికి వేదాశీర్వచనం చేయగా, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మా మూర్తి, ఆలయ డిప్యూటీ ఈవో నవీన్ లక్ష్మి నరసింహ స్వామి వారి జ్ఞాపిక,లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు.



తెలంగాణ రాష్ట్రంలోని విస్తారంగా కురిసి పంటలు బాగా పండాలని,రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీని భారత దేశానికి ప్రధాని కావాలని లక్ష్మి నరసింహ స్వామి, అమ్మవార్లను కోరుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,రాష్ట్ర మహిళా, సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బంద్రు శోభారాణి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐన్యాల చైతన్య రెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీ భరత్‌గౌడ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న యజమాని కళ్లలో సంతోషం

- ఇందిరమ్మ ఇల్లు, నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాం : మంత్రి సీతక్క

**జయభేరి, యాదగిరిగుట్ట:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజాపాలనలో పేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి యాదగిరిగుట్టలో నూతన ఇందిరమ్మ ఇల్లు,ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదిని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదలు, మహిళలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న యజమాని కళ్లలో సంతోషం కనబడుతుందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజల మనిషిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే ముందంజలో ఉన్నాడని అన్నారు. మహిళల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని,ప్రధానంగా స్వయం ఉపాధి పథకాలతో మహిళలను ధనవంతులు కావాలనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. విద్యా వ్యవస్థ ప్రక్షాళనతో గత పదో తరగతి ఉత్తీర్ణత ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే ర్యాంకులు సాధించారన్నారు. పేదవాడికి విద్య భారంగా కాకూడదని విద్యా వ్యవస్థకు పెద్ద పీఠ వేస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలోని చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నన్ను ఆహ్వానిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలోనే ఆలేరు నియోజకవర్గం మహిళా సమైఖ్య భవనాలు నిర్మించడంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. మంత్రిగా ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని సీతక్క తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర మహిళా, సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బంద్రు శోభారాణి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐన్యాల చైతన్యరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీ భరత్‌గౌడ్,వైస్ చైర్‌పర్సన్ బిరిగె రమ్యారాంచందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు,పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## అదుపు తప్పి లారీ బోల్తా

- కంకర లారీ బోల్తా
- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

జయభేరి, తుర్కపల్లి, జూన్ 20 :

అదుపుతప్పి కంకర టిప్పర్ (లారీ) బోల్తా పడ్డ సంఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి నుండి యాదగిరిగుట్టకు కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ (లారీ) అదుపుతప్పి ఎంఆర్సి కార్యాలయం భవనంలోకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో కార్యాలయం ప్రహరీ గోడ కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ఉద్యోగస్తులు లేకపోవడంతో ఎలాంటి పెను ప్రమాదం జరగలేదు.

## ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేయడాని అరికట్టాలి

- సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి
- డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ ప్రైవేట్ పాఠశాలల, కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడానికి అరికట్టాలని మరియు పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అమ్మడం నివారించాలని ఎంఈఓ మాతృ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల నుంచి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలో పాఠ్యపుస్తకాలను నోటు పుస్తకాలను ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు అత్యధిక ధరలకు విక్రయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ ప్రాంతం మారుమూల ప్రాంతం కావడం వల్ల బిసి,ఎస్సి, ఎస్టీ,మైనార్టీ విద్యార్థులు అత్యధిక భాగం పేదవారుగా పేద విద్యార్థులుగా ఉండడం వల్ల వీరి నుంచి ప్రైవేట్ యాజమాన్యాలు అత్యధిక ఫీజులను వసూలు చేయడం వల్ల విద్యార్థులు విద్యకు దూరమయ్యేటువంటి అవకాశం ఏర్పడుతుంది ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా ప్రైవేట్ అత్యధిక ఫీజులు వసూలు చేయకుండా అరికట్టే బాధ్యత మండల విద్యాధికారులకు మరియు ప్రభుత్వానికి ఉంది. తక్షణమే ప్రభుత్వం ఫీజు నియంత్రణ విషయంలో స్పందించి సర్క్యులర్ జారీ చేసి ప్రభుత్వాలు నియంత్రించే విధంగా చూడాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున అన్ని ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు కలిసి ఆందోళన చేపట్టి ఫీజుల నియంత్రణ జరిగేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, అప్పం వీరయ్య, మునిని వీరయ్య, భీమగొని శివగౌడ్, నటవ సుధాకర్, మునగాల గణేష్, యాదయ్య చారి, హరి తరులు పాల్గొన్నారు.

## RM నల్లగొండ తో పరిచయ కార్యక్రమం



జయభేరి, దేవరకొండ :

అశ్వద్ధామ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని డిపో కమిటీలు RM నల్లగొండ తో పరిచయ కార్యక్రమంలో TMU దేవరకొండ డిపో కమిటీ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో TMU డిపో అధ్యక్షులు MJ ఖాన్ డిపో సెక్రటరీ G. రాజేందర్ జాయింట్ సెక్రెటరీ బండి యాదయ్య . గ్యారేజ్ సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ (చంటి), కోశాధికారి నేనావత్ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి



జయభేరి, సిద్దిపేట :

ప్రభుత్వ విద్యా సంస్థలలో మెనూ పాటిస్తూ విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండపాక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, పప్పు, బెండకాయ, సాంబారు, రసం, గుడ్డులను పరిశీలిస్తూ రసం నాణ్యత మెరుగు పరచాలని పచ్చీపులుసు లాగా చెయ్యకూడదని వంట సిబ్బందిని హెచ్చరించారు. వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోజు కామన్ డైట్ మెనూ పాటిస్తూ వంట రుచికరంగా పెట్టాలని, విద్యార్థులకు చదువుతో పాటు భోజనం, వసతిలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎస్ఓ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓ, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అపరిశుభ్రత

- పాఠశాల పరిసరాలలో అపరిశుభ్రతతో విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు
- నిర్లక్ష్య తీరుపై ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ ఆగ్రహం
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో అధికారుల వైఫల్యమని విమర్శ

జయభేరి, షాద్ నగర్, జూన్ 20 :

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన ప్రభుత్వ పాఠశాలల్లోనే అపరిశుభ్రత రాజ్యమేలుతుండటం ఆందోళన కలిగించే అంశమని ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ మండిపడ్డారు. ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పాఠశాలలో శౌచాలయాలు అపరిశుభ్రంగా ఉండడం, తాగునీటి సౌకర్యాలు తగిన స్థాయిలో లేకపోవడం, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను పరిశీలించిన శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు సంబంధించిన అంశాలను నిర్లక్ష్యం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు పెరిగాయని వాటిని తొలగించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.







పాఠశాల అడుగడుగునా నిర్లక్ష్యం వెంటాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో నీటి సమస్య అధికంగా ఉందని విద్యార్థులు తమతో చెప్పారని, ఆ సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రభుత్వాలు విద్యా రంగ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా అందించలేకపోవడం బాధాకరమని అన్నారు.ముఖ్యంగా బాలికల కోసం పరిశుభ్రమైన శౌచాలయాలు లేకపోవడం వారి విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలు కేవలం విద్య బోధించే కేంద్రాలు మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే ఆలయాలని పేర్కొన్న ఆయన, అలాంటి చోట్ల అపరిశుభ్రత నెలకొనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.విద్యార్థులు అనారోగ్య సమస్యలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడితే అందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, శౌచాలయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల్లోనే అపరిశుభ్రత ఉంటే అది కేవలం నిర్లక్ష్యం కాదు.భావితరాల ఆరోగ్యంతో చెలగాటమే అని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.విద్యార్థుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం, అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ అదిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, రామ్ చరణ్, సోహెల్,సన్నీ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత గల ఉపాధ్యాయులు

- ప్రధానోపాధ్యాయురాలు కవిత
- పెద్దరాజమూర్ లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



జయభేరి, దేవరకద్ర :

ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత గల ఉపాధ్యాయులు ఉంటారని ప్రధానోపాధ్యాయురాలు కవిత అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ ఎంపీయుపిఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బాడీపాట కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు కవిత ప్రసంగించారు. గ్రామంలో ఐదు సంవత్సరాలు పైబడిన వయస్సు గల పిల్లలు ఉంటే వారిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులపై ఎలాంటి విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి లేని చదువు అందించ గలుగుతాయన్నారు. టిఎల్ఎం, ఏఐ, కంప్యూటర్, ఆటలు, పాటలు, కథలు ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అలాగే ఎక్కువ అనుభవం, అధిక అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించి ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తారన్నారు. గురుకుల ప్రవేశం కోసం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారన్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండగా.. ప్రవేట్ పాఠశాల ఎందుకు దండగ.. అని ఆమె అన్నారు. ఇప్పటివరకు ఒకటో తరగతి లో 9 మంది విద్యార్థులు తమ పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, వెంకటేశ్వర్లు, చైర్మన్ మంగమ్మ తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో మట్టి మాఫియా

- చెరువులు, పంటకాలువలు కబ్జాలకు గురవుతున్నాయి
- పోలీసు-రెవెన్యూ శాఖల మౌనం వెనుక మర్మమేంటి..?
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



జయభేరి, షాద్ నగర్, జూన్ 20 :

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో మట్టి మాఫియా రెచ్చిపోతోందని, రైతులకు ఉపయోగపడాల్సిన విలువైన మట్టి వందల లారీల ద్వారా హైదరాబాద్‌కు తరలిపోతోందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ మట్టి తరలింపుపై పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. షాద్‌నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయానికి ప్రధాన ఆధారాలైన చెరువులు, పంటకాలువలు, వాగులు క్రమంగా కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్వార్థ ప్రయోజనాల కోసం సహజ నీటి వనరులను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా బొబ్బిలి చెరువులో రైతులకు ఉపయోగపడే సారవంతమైన ఒండ్రు మట్టిని భారీ ఎత్తున తవ్వి వందలాది లారీల ద్వారా హైదరాబాద్‌కు తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారం అందరికీ కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అక్రమ మట్టి రవాణా బహిరంగంగా జరుగుతున్నా పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ మట్టి దందాపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని నిలదీశారు. కేశంపేట మండలంలోనూ అధికారులు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిని వదిలిపెట్టి, తమ సొంత పొలాల్లో వ్యవసాయ అవసరాల కోసం మట్టి పోసుకుంటున్న రైతులను మాత్రమే వేధించడం దురదృష్టకరమని విమర్శించారు. నియోజకవర్గంలోని ఎర్రమట్టి, నల్లమట్టి, విలువైన మొరం వంటి సహజ వనరులు పెద్ద ఎత్తున రాజధాని ప్రాంతానికి తరలిపోతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. వెంటనే అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఈట గణేష్, ఎమ్మెస్ నటరాజన్, లక్ష్మణ్ నాయక్ దేవేందర్ యాదవ్ పెనుముని గోపాల్ చీపిరి రవి యాదవ్ జట్టా కుమార్, యుగంధర్, అశోక్ విశ్వ రామకృష్ణ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## "నేనుసైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

- గంజాయి, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి
- గంబిరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జయభేరి, రాజన్న సిరిసిల్ల :

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభిరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధి లో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు.గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

జయభేరి, మేడ్చల్ :

చిన్న, పెద్ద తేడా లేకుండా ఆరోగ్యమైన జీవనం కోసం యోగా అందరికీ అవసరమేనని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి లోని గ్రైండ్ ఫ్యాక్టరీ జిమ్ ఆధ్వర్యంలో శనివారం యోగా సెషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా జిమ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని యోగా ఆసనాలు అభ్యసించారు. కార్యక్రమంలో భాగంగా సభ్యులు సూర్యనమస్కారాలు, వివిధ మౌలిక యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్ మాట్లాడుతూ యోగా జీవన విధానంలో భాగం కావాలని, బరువు అనుకోకుండా బాధ్యతగా భావించినప్పుడే ఆరోగ్యంగా ఉండగలమన్నారు. ఎంత బిజీ ఉన్నా యోగా కోసం రోజూ ఓ గంట సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. అనంతరం యోగా శిక్షకురాలు రాజశ్రీ మాట్లాడుతూ యోగా వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, అనారోగ్య సమస్యలను అధిగమించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి వ్యక్తి రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని ఆమె సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడంలో జిమ్ సిబ్బంది, సభ్యులు విశేషంగా సహకరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సభ్యులు యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆరోగ్య పరిరక్షణకు యోగా ఉత్తమ మార్గమని అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం పుట్టినరోజు వేడుకలు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం సమావేశం కోశాధికారి పంగునూరు లింగయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేరివిజన్ కమిషన్ వెంటనే అమలుచేస్తూ 45 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని, 5 బకాయిల కరువు బత్యం 15శాతం మంజూరు చేయాలని, జూన్ 2వ తేదీన నుండి అమలు చేస్తాము అన్న కాష్ లెస్ హెల్త్ కార్డులు వెంటనే జారిచేయాలని కోరినారు. అనంతరం కార్యవర్గ సభ్యులు మునిని వీరయ్య 69వ పుట్టినరోజు సందర్భంగా శాలువ కప్పి కిరీటం ధరింపజేసి శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం హాజరైన మిత్రులకు స్వీట్, తేనిరు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, పడమటి శాంతకుమారి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ మౌలానా, నందులాల్, సల్వది పెద్దులు, కోర్వి లక్ష్మయ్య, కర్నాటి సత్యనారాయణ, అలంపల్లి శ్రీనివాసులు, అప్పం వీరయ్య, లక్ష్మణాచారి, ప్రభాకర్, లక్ష్మయ్య, వనం నర్సింహా, గుమ్మడవల్లి కోటయ్య తదితరులు పాలుగొన్నారు.

# అధికారుల సమన్వయంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు దూరం

- జూన్ 28న పల్స్ పోలియోను విజయవంతం చేయాలి
- దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత
- మండల స్థాయి బహుళ అవగాహన సదస్సు

జయభేరి, దంతాలపల్లి, జూన్ 20 :



వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో మండల స్థాయి బౌల అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ కవిత మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, స్టాప్ డయేరియా ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని తెలియజేశారు,ఆదివారం నిర్వహించే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని కోరారు, మొదటి రోజు బూత్ సెంటర్లో చుక్కలు వేయడంతో పాటు, రెండవ రోజు , మూడవరోజు ఇంటి ఇంటికి తిరిగి చుక్కలు వేస్తారు అని తెలిపారు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అప్సర పాషా మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని మరియు మురుగు కాలువల శుభ్రత తో పాటు త్రాగు నీటిని క్లోరినేషన్ చేపించాలని ఆంటీ లార్వా ద్రావణాలను నిరంతరం పిచికారి చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ సమావేశ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలాజీ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సుధీర్ రెడ్డి, ఎంపీ ఓ అప్సర్ పాష స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, నరసింహుల పేట ఎంఈఓ రాములు, మిషన్ భగీరథ మరియు ఇరిగేషన్ ఏఈ లు , ఏపీఎం సంజీవరావు , వెటర్నరీ వైద్యాధికారి, పిడిఎమ్వాణి, సి హెచ్ ఓ సంజీవరావు హెల్త్ సూపర్వైజర్స్ సుజాత, భీమా నాయక్, చలపతిరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఎమ్మెల్యే హెచ్ పి గ్రామ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్స్, సిస్టర్స్ ,ఆశాలు పాల్గొనడం జరిగినది.




## బిఎన్ఆర్ పాఠశాలలో యోగాభ్యాసం

- యోగా దినోత్సవంలో పాల్గొన్న చైర్మన్ హనుమంత్ రెడ్డి

జయభేరి, మేడ్చల్ :

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ సర్కిల్ పరిధిలోని కిష్టపూర్ డివిజన్లో ఉన్న బీఎన్ఆర్ పాఠశాలలో శనివారం యోగాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం తదితర యోగా సాధనలను నిర్వహించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బీఎన్ఆర్ పాఠశాల చైర్మన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విద్యాభ్యాసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. నేటి ఆధునిక జీవనశైలిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక శారీరక, మానసిక సమస్యలకు యోగా దివ్యౌషధంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. యోగాభ్యాసం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని యోగా సాధన చేశారు.



## కామ్రేడ్ తారక్ నాథ్ 22వ వర్ధంతి

జయభేరి, దేవరకొండ :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యదర్శిగా 1981 నుండి 2004 వరకు అలాగే ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. తారక్ నాథ్ 22వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ వయో వృద్ధుల ఆశ్రమంలో కార్యక్రమం నిర్వహించినారు. యూనియన్ డే సందర్భంగా SBISUHC నల్గొండ AO OBC ఆర్గనైజింగ్ సెక్రటరీ SBI OBC ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు NVT తారక్ నాథ్ పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, యూనియన్ డే నీ ఘనంగా నిర్వహించినారు. వృద్ధులకు పండ్లు, బ్రెడ్, పాలతోపాటు ఫ్యాన్లు పంపిణీ చేసినారు. NVT మాట్లాడుతూ.. తారక్ నాథ్ లాంటి లీడర్ ని మరవలేమని వారి వర్ధంతి జయంతులు నిర్వహించుకోవాలని, అహర్నిశలు వారు యూనియన్ కోసం కామ్రేడ్స్ కోసం పోరాడినారని, అలాంటి మహనీయుల ఆశయ సాధనకై కామ్రేడ్స్ ముందుండాలని లీడర్స్ త్యాగఫలం మనం ఈరోజు మన హక్కుల కోసం పోరాడగలుగుతున్నామని అన్నారు.ఇది 22వ వర్ధంతి అని వారి వర్ధంతిని పురస్కరించుకొని యూనియన్ డే జరుపుకుంటారని 10వ యూనియన్ డే అని అన్నారు.

**జోహార్ తారక్ నాథ్ కి జోహార్**

దేవరకొండ శివగోపాల్, రాజ వర్ధన్, నాగార్జున, శ్రీనయ్య ,ఫణి, చెన్నారెడ్డి, స్వాతి, బాలు, రాకేష్, లక్ష్మణ్ ,పాండు, లక్ష్మమ్మ, నాగరాజు. భరత్ గుడిపల్లి, నాగార్జున రెడ్డి, శ్రీను.కొండమల్లేపల్లి కాజా, చంద్రబాబు. చింతపల్లి అనుదీప్, కుమార్. పులిచెర్ల వెంకట్ , ఉదయ్. చెరుకుపల్లి సాయి, వెంకట్ . వెంకటేష్ తిరుమల్ రాజు గాజుల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికపై నాయకుల వినతికి స్పందన

- కౌకూర్ లో పర్యటించిన జోనల్ కమీషనర్
- సమస్యలను చూపిస్తూ జే.సి కి వివరించిన కాంగ్రెస్ నేత తుడిమెల్ల మల్లికార్జున్
- స్మశాన వాటికను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామని జే.సి హామీ.

జయభేరి, కీసర :



కీసర సర్కిల్ కి చెందిన కౌకూర్ లో హిందూ స్మశానవాటికల అభివృద్ధి కోసం మైనంపల్లి హనుమంత్ రావు పిలుపుతో మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్, యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి కౌకూర్ ప్రాంత అభివృద్ధి, శ్మశానవాటికల ఆధునీకరణ మరియు పలు ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతి పత్రాన్ని అందజేసిన విషయం తెలిసిందే..

ఈ విషయంపై స్పందించిన మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ (IAS), ఎంఎంసీ ఇంజనీర్ డి.ఈ. మాధవాచారితో కలిసి కౌకూర్ హిందూ శ్మశానవాటికను పరిశీలించారు. శనివారం కౌకూర్ ప్రాంతంతో పాటు స్మశానవాటికలో పర్యటన చేసి సమస్యలను తెలుసుకున్నారు. స్మశాన వాటికను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామని కాంగ్రెస్ నేత తుడిమెల్ల మల్లికార్జున్ తో పాటు స్థానిక ప్రజలకు జే.సి హామీ ఇచ్చారు. ఇంత త్వరగా స్పందించి సమస్య పరిష్కారం వేగవంతం చేస్తామని హామి ఇచ్చిన జోనల్ కమిషనర్ కు తుడిమెల్ల మల్లికార్జున్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, జిల్లా నాయకులు బొడ్డు శ్రీనివాస్ యాదవ్, నాయకులు శ్రవణ్, అల్లి మల్లేష్, అల్లి పాండు, ప్రవీణ్ రెడ్డి, గోమారం అంజి రెడ్డి, సయ్యద్ అయ్యుబ్, రాజేశం, బాల్ రెడ్డి, శివరాజ్, ఆసిఫుల్లా ఖాన్, శ్రవణ్ గౌడ్, రాజేష్, శ్రీశైలం, కౌశల్ యాదవ్, కిష్టయ్య, సామల రాంరెడ్డి, కుసుగుండ్ల శ్రీనివాస్ రెడ్డి, బ్యాగర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే



జయభేరి, పరకాల, జూన్ 20:

ఈ నెల 22వ తేదీన దామెర మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై కేటీఆర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి పాలన సాగిస్తోందని, ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. పరకాల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చల్లా ధర్మారెడ్డి కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు పంట బీమా సౌకర్యం కల్పించాలి

- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి...

జయభేరి, షాద్ నగర్, జూన్ 20 :




రైతుల సంక్షేమం, ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని రైతులకు పంట బీమా సౌకర్యం పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు, పంటల నష్టాల కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తో పాటు ఇతర పంట బీమా పథకాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



గ్రామ స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పంట బీమా ప్రాముఖ్యతను వివరించాలని, బ్యాంకులు మరియు సంబంధిత శాఖలు పంట బీమా అమలులో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు సకాలంలో బీమా పరిహారం అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.రైతుల భవిష్యత్తు భద్రత కోసం పంట బీమా అత్యంత అవసరమని పేర్కొంటూ, ప్రభుత్వం ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హాజీపల్లి గ్రామ డిప్యూటీ సర్పంచ్ గంగాధర్ , శ్రీనివాస్ , సీనియర్ బీజేపీ నాయకుడు బాలిరెడ్డి, భాస్కర్ పటేల్ , కృష్ణ యాదవ్ , ప్రభాకర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



జయభేరి, పరకాల, జూన్ 20:

పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పెద్దన్న కుమారుడు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 53వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్ కుమార్ సతీమణి కీ,,శే,, శాలిని మాతృ కర్మ కార్యక్రమం హనుమకొండలోని వారి నివాసంలో జరగగా ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల మాజీ అధ్యక్షులు కర్నూకారి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల అధ్యక్షులు పర్నేం మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి, రామకృష్ణాపూర్ సర్పంచ్ పెండ్లి రాజు, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, కొత్తపెల్లి రవి, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ అమలు చేయాలి

- ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



జయభేరి, దేవరకొండ :

ప్రవేట్ పాఠశాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి, వాటిని వెంటనే నియంత్రించాలి బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు.శనివారం బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రవేట్ స్కూల్లో చదివించాలి అనే ఆశ ఉంటుంది, కానీ ప్రవేట్ స్కూల్ యజమానాలు ఫీజు లను విచ్చలవిడిగా పెంచి, విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తునారు అని ఆయన ఆరోపించారు. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది అని తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాటినికూడా వెంటనే పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరించాలి ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ దేవరకొండ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, SK జమీర్ బాబా, పంది హరికృష్ణ, బత్తుల ఆంజనేయులు, కొర్ర రాజేష్,రాఖీ,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సమరభేరి సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలి

- దళిత సంఘాల నాయకులకు ఆహ్వాన పత్రాలు అందజేత
- టి ఆర్ పి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉడుగుల ఐలయ్య

జయభేరి, దంతాలపల్లి:



మండలం తెలంగాణ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జులై ఐదున యాదాద్రి భువనగిరి జిల్లా బస్టాండ్ ఎదురుగా జరిగే సభకు బహుజనులు భారీ సంఖ్యలో తరలిరావాలని రాజ్యాధికార పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉడుగుల ఐలయ్య తెలియజేశారు, దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ రాష్ట్రంలో జరుగుతున్న విద్యా ఉద్యోగ సామాజిక అన్యాయాలపై ఈ ఆత్మగౌరవ సభలో మీ స్వరం కలుపుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన ప్రజలంతా ఒక్కతాటిపై కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు టిఆర్పి వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని అనేక సమస్యలపై మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలియజేశారు.

బహుజనులు సాధ్యాధికార సమరవేరుని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాజ్యాధికార పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సందీప్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్ బేడ బుడగ జంగం జిల్లా యూత్ అధ్యక్షులు అల్లం చంద్రశేఖర్, భూతం రమేష్, బేడ బుడగ జంగం నాయకులు నరుకుటి చిన్న వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



జయభేరి, దేవరకొండ :

ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో ఎన్ఎస్ఎస్ & ఎన్సిసి & కళాశాల యోగ విభాగం విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ యోగ గురువు ఊట్కూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని యోగాసనాలు, యోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను మానసిక రుగ్మతలను తొలగించే విధానాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ & ఎన్సిసి సిటీవో జి.కోటయ్య, కళాశాల యోగ కోఆర్డినేటర్ డాక్టర్ కె పృథు, ఎన్ఎస్ఎస్ పి ఓ డాక్టర్ మకట్ లాల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి. లింగారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సి లింగమయ్య, తదితర అధ్యాపక బృందం తో పాటు ఎన్సీసీ క్యాడేట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# అభివృద్ధిలో చిల్కానగర్ డివిజన్ నెంబర్ 1

- 67 లక్షల రూపాయలతో బీరప్ప గడ్డ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- అభివృద్ధిలో దూసుకుపోతున్న చిలుక నగర్ డివిజన్



**జయభేరి, ఉప్పల్ :**

బీరప్పగడ్డ డివిజన్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో 67 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్లో నియోజకవర్గంలోనే అత్యధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామని, మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఒక ప్రణాళిక బద్ధంగా డివిజన్ ని అభివృద్ధి చేశారని వారిని



అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బీరప్ప గడ్డ డివిజన్లో సుమారు 67 లక్షల రూపాయల వ్యయంతో అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 26.75 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశామని. శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం కొరకు 16.50 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసామని, బాలాజీ ఎంక్లేవ్ అడిషనల్ టాయిలెట్స్ నిర్మాణం కొరకు 11 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశామని. బాలాజీ ఎంక్లేవ్ నూతన పార్క్ డెవలప్మెంట్ కొరకు 10 లక్షల రూపాయలు వెచ్చించి పనులు పూర్తి అయిన పార్క్ ఇనాగ్రేషన్ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బాలాజీ ఎన్క్లే వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అంబేద్కర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒకప్పుడు విశ్వగురు భారత దేశం



**జయభేరి, హైదరాబాద్ :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్ లో యోగ సాధన చేసిన ఎంపీ ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచానికి జ్ఞానాన్ని సంస్కృతిని మానవ సంబంధాలను ప్రపంచానికి అందించింది మన భారత దేశం. ఒకప్పుడు విశ్వగురు భారత దేశం. మాలే ఆ స్థానం తీసుకురావడానికి మన ప్రధాని నరేంద్ర మోదీగారు కృషి చేస్తున్నారు. భారత దేశ ఆత్మగౌరవ బావుటా ఎగురవేస్తున్నారు. UNO లో ప్రతిపాదన చేసి యోగాను విశ్వవ్యాప్తం చేశారు. మన యోగాను ప్రపంచమంతా అనుసరించడం మనకు గర్వకారణం. యోగాతో యువతనే కాదు అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు అందిపుచ్చుకొని కిషన్ రెడ్డి హైదరాబాద్ లో 7వ సారి ఇంత పెద్ద కార్యక్రమం జరుపుతున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు. గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, వెంకయ్య నాయుడు, దత్తాత్రేయ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నవారందరికీ ధన్యవాదాలు.

# షాద్ నగర్ కోర్ట్ లో ముగిసిన జాతీయ లోక్ అదాలత్

- మొత్తం 2569 కేసుల పరిష్కారం



**జయభేరి, షాద్ నగర్ :**

సివిల్, క్రిమినల్, బ్యాంకు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎలక్ట్రిసిటీ, పెట్టి కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై సాయంత్రం ముగిసింది. లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డితో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని వివిధ క్రిమినల్, సివిల్ కేసులలో రాజీ కుదుర్చుకున్నారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో 230 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా, 1 బ్యాంకు కేసు, ఎలక్ట్రిసిటీ కేసులు 978, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1355, సివిల్ తగాదాలు 5, కలిపి మొత్తం 2569 కేసులు పరిష్కరించబడ్డాయి. లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.

# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- పిసిసి క్యాంపెనింగ్ కమిటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాము మహేందర్ యాదవ్



**జయభేరి, ఎల్బీనగర్ :**

మంచినీటి పైపు లైన్ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పిసిసి క్యాంపెనింగ్ కమిటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాము మహేందర్ యాదవ్ అన్నారు. శనివారం చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ కాలనీలో మంచినీటి పైప్ లైన్ లో డ్రైనేజీ నీరు కలుషితమవుతుండడంతో జలమండలి అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఆ మరమ్మత్తు పనులను మహేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతతో పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పనులలో ఏమైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకువస్తే ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ద్వారా పనులు త్వరగా పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగార్జున రెడ్డి, కాలనీ వాసులు నిరంకి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమె పదవి.. ఆయన పెత్తనం..

**జయభేరి, ఖమ్మం :**

వైరా మున్సిపల్ కౌన్సిల్ సమావే శానికి భార్యల వెంట భర్తలు వచ్చారు. ఐదుగురు మునిసిపల్ కౌన్సిలర్ భర్తలు చైర్మన్ భర్త సమావేశంకు హాజరు అయ్యారు. కమిషనర్ రామచంద్రరావు సమావేశంలో చూసి చూడనట్లు వ్యవహరించడం విశేషం. చైర్మన్ కాప చంద్రకళ, కమిషనర్ రామచంద్రరావు ఆధ్వర్యంలో 89 అంశాలపై ఎజెండా ప్రవేశ పెట్టగా అందులో అధికార పార్టీ వివక్ష తో 79 అంశాలను సానుకూల స్పందనతో 11 అంశాలను తిరస్కరించారు. రెండవ సాధారణ సమావేశం నిర్వహించడంతో తమ వార్డులకు నిధులు ఇవ్వడం లేదని మహిళా కౌన్సిలర్ నిలదీసారు. చైర్మన్ భర్త కాప మురళీకృష్ణ జోక్యం చేసుకొని మహిళ కౌన్సిలర్ కు వేలు చూపించి వ్యవహరించడంతో రగడ మొదలయింది. ఆపై వచ్చిన మిగతా కాంగ్రెస్ మహిళకౌన్సిల్ భర్తలు మండిపడడంతో సమావేశాన్ని ముగించారు.

# విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ

- జోయాలుక్కాస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో "జాయ్ ఆఫ్ స్కూలింగ్" కార్యక్రమం



**జయభేరి, కాప్రా :**

ఏఎస్ రావు నగర్ ప్రభుత్వ పాఠశాలలో జోయాలుక్కాస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "జాయ్ ఆఫ్ స్కూలింగ్" కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడం, వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడం లక్ష్యంగా జోయాలుక్కాస్ ఇండియా లిమిటెడ్ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగా సుమారు 13,000 మంది విద్యార్థులకు విద్యా సహాయాన్ని అందజేస్తుండగా 100 మంది విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న జోయాలుక్కాస్ సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు కాసం మహిపాల్ రెడ్డి గంప కృష్ణ, జోయాలుక్కాస్ ఇండియా లిమిటెడ్ మేనేజర్ మిథిన్, అసిస్టెంట్ మేనేజర్లు సతీష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి

- మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- నూతన కార్యవర్గ కమిటీ అధ్యక్షుడిగా శ్యామల రమేష్




**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ కమలానగర్ కాలనీలో యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ కమిటీ అధ్యక్షుడిగా శ్యామల రమేష్, ప్రధాన కార్యదర్శిగా వి. నితిన్ నాయక్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎ. ఆంజనేయులు, కె. శ్రీను నాయక్, ఖజానాదారుగా మాణిక్యం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, యువత ఐక్యతతో ముందుకు సాగి కాలనీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే గత కమిటీ సభ్యులు అందించిన సేవలను కొనియాడిన ఆయన, నూతన కమిటీకి ప్రతి ఒక్కరూ సహకరించి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.



# అనుమతి లేని ఫాస్ట్ ఫుడ్ గోదాముపై దాడి

- హెచ్-ఫాస్ట్ బృందం
- కల్తీ ఆహార పదార్థాలు స్వాధీనం



**జయభేరి, హైదరాబాద్ :**

ఆహార కల్తీ, అసురక్షిత ఆహార పద్ధతులపై నిరంతర నిఘాలో భాగంగా, హెచ్ఫాస్ట్ హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్ బృందం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తో కలిసి చార్మినార్లోని హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న ఒక ఫాస్ట్ ఫుడ్ గోదాముపై ఆకస్మిక దాడి నిర్వహించింది. నమ్మకమైన సమాచారం మేరకు, ఈ బృందం చార్మినార్లోని పంచ్ మొహల్లా, న్యూ లాడ్ బజార్లో ఉన్న మెసర్స్ అల్ అక్బర్ ఫాస్ట్ ఫుడ్ అండ్ గోడౌన్ ప్రాంగణాన్ని తనిఖీ చేసింది. ఈ తనిఖీలో, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే విధంగా అత్యంత అపరిశుభ్రమైన మరియు ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఆహార పదార్థాలను తయారు చేయడం మరియు నిల్వ చేయడం జరుగుతున్నట్లు గుర్తించారు. నిర్బంధ ఎఫ్ ఎస్ ఏఎస్ ఎల్ లైసెన్స్ లేకుండా నిర్వహించడం. నిషేధించబడినకృత్రిమ ఆహార రంగులను ఎంఎస్ కె లయన్ గ్రీన్ మరియు రాస్ప్బెర్రీ రెడ్, ఉపయోగించడం. పాడైపోయిన, ప్రమాదకరమైన వంట నూనెను పదే పదే ఉపయోగించడం. నీటి విశ్లేషణ ధృవీకరణ మరియు నాణ్యత నియంత్రణ చర్యలు లేకపోవడం. విపరీతమైన అపరిశుభ్ర వాతావరణం, కీటకాల నియంత్రణ.

**స్వాధీనం చేసుకున్న వివరాలు:**
సుమారు 110 కిలోల తయారు చేసిన ఫ్రైడ్ చికెన్. 6 టిన్నుల వంట నూనె ఒక్కొక్కటి 15 లీటర్లు, కృత్రిమ రసాయన ఆహార రంగులు ఈ అక్రమ కార్యకలాపాలను నిర్వహిస్తున్న ఇద్దరు బాధ్యులను అదుపులోకి తీసుకున్నారు. అసురక్షిత ఆహార పద్ధతులపై అధికారులకు ఫిర్యాదు చేయండి. ఫిర్యాదుల కొరకు టోల్ఫ్రీ నంబర్: 8712661212 ను సంప్రదించండి.
ఆహార భద్రత మరియు ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో అవసరం.



# అడిషనల్ కలెక్టర్ ఆదేశాల అమలుపై స్పష్టత ఇవ్వాలి


- రాష్ట్ర యువ నాయకులు వరిపెల్లి అనిల్ కుమార్

**జయభేరి, మహబూబాబాద్ :**

నెల్లికుదురు మండలంలోని రాజులకొత్తపల్లి, నెల్లికుదురు, కాచికల్ గ్రామాల పరిధిలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు మరియు శిఖం భూముల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై జనవరి 22, 2026న జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు సమర్పించినట్లు రాష్ట్ర యువ నాయకులు వరిపెల్లి అనిల్ కుమార్ తెలిపారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ ఫిబ్రవరి 11, 2026న సంబంధిత అధికారులకు విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు విచారణ పురోగతి మరియు తీసుకున్న చర్యల వివరాలు ప్రజలకు తెలియకపోవడంతో స్థానిక ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు మరియు ఇతర ప్రజా ఆస్తుల పరిరక్షణకు సంబంధించి అధికారులు తీసుకున్న చర్యలను ప్రజలకు వెల్లడించాలని, అలాగే జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని వరిపెల్లి అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆస్తుల రక్షణ, పారదర్శక పరిపాలన మరియు ప్రజా ప్రయోజనాల కోసం చట్టబద్ధమైన, ప్రజాస్వామ్యబద్ధమైన మార్గంలో తన పోరాటం కొనసాగుతుందని వరిపల్లి అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇన్స్టాగ్రామ్లో ఫేక్ ఐడీలతో ట్రైనీ ఐపీఎస్ అంటూ యువతులకు వల

- రూ.14 లక్షలు దోచుకున్న నిందితుడు




**జయభేరి, మెదక్ :**

మెదక్ జిల్లా టెక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో నివసిస్తూ ఇన్స్టాగ్రామ్లో తన పేరు రుత్విక్ రెడ్డిగా మార్చుకుని, ఐపీఎస్ ట్రైనింగ్ తీసుకుంటున్నానని అదే గ్రామానికి చెందిన యువతితో ఉప్పరి దుర్గయ్య పరిచయం పెంచుకున్నాడు. ఖర్చులకు డబ్బులు కావాలని, తననే పెళ్లి చేసుకుంటానని నమ్మించి రూ.5 లక్షలు, తులం బంగారం కాజేసాడు. సాత్విక్ రెడ్డి పేరుతో మరో ఐడీ సృష్టించి ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన ఓ 17 ఏళ్ల బాలికను ట్రాప్ చేసి, ఎంబీబీఎస్ చదువుతున్నానని నమ్మించి రూ.7 లక్షలు కాజేసాడు. దుర్గయ్య ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో మోసపోయామని గ్రహించి బాధిత యువతులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కళ్లు ఆరోగ్యంగా ఉండి కంటి చూపు మెరుగుపడాలంటే..

పూర్వం మనుషులకు వయస్సు మీద పడితేనే కంటి చూపు కాస్త మందగించేది. వృద్ధాప్యంలోనూ చాలా మందికి కంటి చూపు స్పష్టంగా ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులోనే చాలా మందికి కంటి చూపు మందగిస్తోంది. చిన్నారులు సైతం కళ్లద్దాలను ఉపయోగిస్తున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే కంటి చూపు మందగించడానికి ప్రధానంగా మనం తీసుకునే ఆహారమే ముఖ్య కారణమని వైద్యులు అంటున్నారు. మనం తీసుకునే ఆహారాల వల్ల కంటి చూపు దెబ్బ తింటుందని వారు చెబుతున్నారు. అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను ప్రస్తుతం చాలా మంది తింటున్నారు. వేపుళ్లు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, మాంసం వంటి వాటిని అధికంగా తింటున్నారు. వీటిల్లో ఉండే అనారోగ్యకరమైన కొవ్వులు రక్తనాళాల్లో పేరుకుపోతాయి. ఇవి కళ్లకు రక్త సరఫరాను తగ్గిస్తాయి. దీని వల్ల కళ్లకు కావల్సిన పోషకాలు లభించవు. దీంతో కంటి చూపు మందగిస్తుంది. ఇలా మనం తీసుకునే ఆహారాలు కంటి చూపు లోపించేందుకు కారణమవుతున్నాయి.

### ఈ ఆహారాలు మానేయాలి..

వైట్ బ్రెడ్, పాస్తా, చక్కెర పానీయాలు, బేకరీ ఆహారాలను తీసుకుంటే షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. దీర్ఘకాలంలో షుగర్ లెవల్స్ అధికంగా ఉంటే కళ్లలో ఉండే రెటీనాలోని చిన్నపాటి రక్తనాళాలు దెబ్బ తింటాయి. దీని వల్ల డయాబెటిక్ రెటినోపతి వస్తుంది. దీంతో క్రమంగా కంటి చూపు మందగిస్తుంది. ఈ ఆహారాలు కూడా కంటి చూపు దెబ్బ తినేందుకు కారణం అవుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ఉప్పును కూడా అధికంగా తీసుకుంటున్నారు. దీని వల్ల బీపీ పెరిగితే కంటి రెటీనాపై ప్రభావం పడుతుంది. దీర్ఘకాలంలో ఇది కళ్లలో ద్రవాలు పేరుకుపోయేలా చేస్తుంది. దీని కారణంగా కళ్ల చుట్టూ వాపులకు గురవుతాయి. ఇది కూడా కంటి చూపుపై ప్రభావం చూపిస్తుంది. మద్యం అధికంగా సేవించే వారు తరచూ డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు. దీని వల్ల కళ్లు తరచూ పొడిబారుతుంటాయి. దీర్ఘకాలంలో ఇది కంటి చూపు మందగించేందుకు, కళ్లలో శుక్లాలు ఏర్పడేందుకు కారణం అవుతుంది. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కంటి చూపు మందగిస్తుంది.


### వీటిని తీసుకోవాలి..

కంటి చూపు పెరిగేలా చేసేందుకు కూడా మనం ఆహారాలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుంది. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి కంటి సమస్యలను తగ్గిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. పాలకూర, తోటకూర, పుదీనా, కొత్తిమీర వంటి ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకుంటే లుటీన్, జియాజాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి.

ఇవి హానికర కిరణాల బారి నుంచి కళ్లను రక్షించడమే కాదు, కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తాయి. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. నారింజ, క్యారెట్లు, చిలగడ దుంపలు, గుమ్మడికాయలను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది. మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీని వల్ల కంటి చూపు పెరుగుతుంది. ముఖ్యంగా కళ్లలోని కార్నియా సురక్షితంగా ఉంటుంది. రేచీకటి తగ్గుతుంది.

### ఇవి కూడా మేలు చేస్తాయి..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కళ్ల రెటీనాను సంరక్షిస్తాయి. కళ్లు పొడిబారకుండా చూస్తాయి. కళ్లలో ఎప్పుడూ ద్రవాలు ఉండేలా చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. ఇవి కళ్లలో ఉండే రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆయా రక్త నాళాలు వాపులకు గురికాకుండా చూస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటాయి. బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలలో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. విటమిన్ ఇ వల్ల కళ్లలోని కణాలు సురక్షితంగా ఉంటాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల ఆరోగ్యానికి కోడిగుడ్లు, పప్పు దినుసులు, శనగలు వంటి ఆహారాలను కూడా తినవచ్చు. వీటిల్లో ఉండే ప్రోటీన్లు కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను రోజూ తీసుకుంటూ ఉంటే కళ్లకు జరిగే నష్టాన్ని నివారించవచ్చు. కంటి చూపు మెరుగు పడి కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.



# మీ జుట్టు వేగంగా.. బలంగా పెరగాలంటే...

**శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.**

**జుట్టు పెరుగుదలకు సూపర్ ఫుడ్స్:** జుట్టు వేగంగా పెరగడానికి పోషకాహారం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. సరైన ఆహారం లేకపోవడం, ఒత్తిడి, మారుతున్న జీవనశైలి కారణంగా జుట్టు రాలడం సమస్య వేగంగా పెరుగుతోంది. పరిశోధన ప్రకారం, మన జుట్టులో 90శాతం ప్రోటీన్ అంటే కెరాటిన్‌తో తయారవుతుంది. శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.

1. **గుడ్డు** – గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. జుట్టు నిర్మాణానికి ప్రోటీన్ అవసరం. అంటే కెరాటిన్. బయోటిన్ జుట్టును బలపరుస్తుంది. దాని కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తుంది. జింక్ నెత్తిమీద చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
2. **పాలకూర** – పాలకూరలో ఫోలేట్‌తో పాటు ఇనుము, విటమిన్ ఎ, సి ఉంటాయి. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడం ద్వారా ఇనుము జుట్టు మూలాలను బలపరుస్తుంది. విటమిన్ ఎ, సి తలపై సహజ నూనె అంటే సెబమ్ ఏర్పడటానికి సహాయపడతాయి. ఇది జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
3. **బెర్రీలు** – స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కణాలను ఫ్రీరాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. జుట్టు విచ్ఛిన్నతను నిరోధించే కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి.
4. **చేపలు** – సాల్మన్, సార్డిన్ వంటి చేపలలో ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి, ప్రోటీన్లు లభిస్తాయి.. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. కొత్త జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తాయి. ఒమేగా3 జుట్టు పొడిగా మారడానికి అనుమతించదు.
5. **వాల్‌నట్స్** – వాల్‌నట్స్ ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, బయోటిన్‌లకు చాలా మంచి మూలం. అవి జుట్టు కణాలలో వాపును తగ్గిస్తాయి. బలాన్ని పెంచుతాయి. బయోటిన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.
6. **క్యారెట్లు** – క్యారెట్లలో బీటాకెరోటిన్, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టుకు సహజమైన మెరుపును తెస్తాయి. విటమిన్ ఎ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు విరిగిపోకుండా, రాలకుండా నిరోధిస్తుంది.
7. **విత్తనాలు** – గుమ్మడికాయ, అవిసె, చియా వంటి విత్తనాలలో జింక్, ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తాయి.
8. **బీన్స్** – బీన్స్ వంటి ఆహారాలు అంటే కిడ్నీ బీన్స్, చిక్‌పీస్, బ్లాక్ ఐడ్ బఠానీలు ప్రోటీన్, ఐరన్, బయోటిన్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శాఖాహారులకు జుట్టుకు ఉత్తమమైన ఆహారాలు.
9. **చిలగడదుంప** – చిలగడదుంపలో బీటాకెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఇది తల చర్మం సహజ తేమను కూడా నిర్వహిస్తుంది.

(*NOTE*: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)



# ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రం, ఆరోగ్యం

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

### కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..

కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

### ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

### బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది కిడ్నీలను శుభ్రం చేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. కిడ్నీల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. అదే విధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.



# ధనుష్ - మృణాల్ ఠాకూర్‌ల ప్రేమ!



కోలీవుడ్ సూపర్ స్టార్ ధనుష్ , బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రేమలో ఉన్నారని రూమర్లు వచ్చిన సంగతి తెలిసిందే. పలు సినిమా ఈవెంట్స్, ఫంక్షన్లలో వీరు జంటగా కనిపించడంతో ఈ ప్రేమ పుకార్లు నిజమేనని చాలా మంది అనుకున్నారు. 2025 ఆగస్టులో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా ప్రీమియర్‌లో ధనుష్, మృణాల్ కలిసి కనిపించారు. దీంతో వారిద్దరూ డేటింగ్ చేస్తున్నారనే పుకార్లు మొదలయ్యాయి. ఆ తర్వాత ధనుష్ హీరోగా నటించిన 'తేరే ఇష్క్ మే' సినిమా పార్టీకి హాజరై కూడా మృణాల్ వార్తల్లో నిలిచింది. ఇది కాకుండా, మృణాల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ధనుష్ సోదరీమణులైన డాక్టర్ కార్తీక, విమలా గీతలను కూడా ఫాలో అవ్వడం ఈ జంట ప్రేమ పుకార్లకు మరింత బలన్నిచ్చాయి. అంతేకాదు వీరు త్వరలోనే పెళ్లి చేసుకుంటారని కూడా వార్తలు వచ్చాయి. హీరో ధనుష్ ఈ రూమర్లపై పెద్దగా స్పందించలేదు.. కానీ మృణాళ్ మాత్రం రియాక్ట్ అయ్యింది. ధనుష్ నాకు 'కేవలం ఒక మంచి స్నేహితుడు' మాత్రమేనని చెప్పుకొచ్చింది. ఇక ఈ ఇద్దరికీ బాగా సన్నిహితులైన కొందరు ఇదే విషయంపై స్పందిస్తూ.. 'అవును, వారు డేటింగ్ చేస్తున్నారనేది నిజమే. కానీ అది ప్రారంభ దశలో ఉంది. వారిద్దరికీ ఒకే రకమైన విలువలు, ఆలోచనలు ఉండడంతో కలిసి నడుద్దామనుకుంటున్నారు. కానీ వారు తమ సంబంధాన్ని అధికారికం చేయడానికి ఇష్టపడటం లేదు' అని చెప్పుకొచ్చారు. ఇక ఈ ఏడాది ఫిబ్రవరిలో, వారిద్దరూ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్త పెద్ద సంచలనం సృష్టించింది. సాంప్రదాయ దక్షిణ భారత వివాహ వస్త్రధారణలో ఉన్న ధనుష్‌మృణాల్‌ల 'ఏఐ' ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ తర్వాత, ఇది ఒక తప్పుడు పుకారు అని సినీ పరిశ్రమ వర్గాలు స్పష్టం చేశాయి.






# సమంత సరికొత్త రికార్డ్...

## ఇక ఇది ఎవరు టచ్ చేయలేరేమో..!

సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ సమంత మరోసారి తన స్టార్‌డమ్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపిస్తోంది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతూ ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కించిన ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు నమోదవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్ లో కూడా ఈ సినిమాకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అమెరికా బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం దూసుకుపోతుండటంతో సమంత అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే యూఎస్ మార్కెట్ లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ కలిగిన సమంత తన ఖాతాలో ఎన్నో విజయాలను నమోదు చేసుకుంది. ఇప్పటికే యూఎస్ బాక్సాఫీస్ వద్ద 1 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లు సాధించిన అత్యధిక చిత్రాలు కలిగిన హీరోయిన్‌గా సమంత రికార్డు సృష్టించింది. ఆమె నటించిన మొత్తం 16 సినిమాలు ఈ ఘనతను సాధించాయి. ఇప్పుడు 'మా ఇంటి బంగారం' కూడా అదే జాబితాలో చేరేందుకు సిద్ధమైంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఈ సినిమా వీకెండ్ ముగిసే నాటికి సులభంగా 1 మిలియన్ డాలర్ల మార్క్‌ను అందుకోనుంది. దీంతో యూఎస్ బాక్సాఫీస్ వద్ద 17 మిలియన్ డాలర్ చిత్రాలను కలిగిన తొలి సౌత్ ఇండియన్ హీరోయిన్‌గా సమంత కొత్త రికార్డును తన పేరిట నమోదు చేసుకోనుంది. సమంత కెరీర్‌లో ఇది మరో కీలక మైలురాయిగా సినీ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న హీరోయిన్లలో ఓవర్సీస్ మార్కెట్ లో ఇలాంటి విజయాలను అందుకున్న నటీమణులు చాలా తక్కువమంది మాత్రమే ఉన్నారు. అందుకే సమంత సాధిస్తున్న ఈ రికార్డును సమీప భవిష్యత్తులో మరెవరైనా అధిగమించడం కష్టమేనని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక 'మా ఇంటి బంగారం' విజయంతో సమంత కెరీర్ మరోసారి ఊపందుకున్నట్లు కనిపిస్తోంది. కథా ప్రధానమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తున్న సమంత, ఈ సినిమాతో కూడా తన నటనకు ప్రశంసలు అందుకుంటోంది. సినిమా కలెక్షన్లు ఇదే జోరు కొనసాగిస్తే రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు నమోదు కావడం ఖాయమని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


# రైజ్ ఆఫ్ లింగా



స్వీయ దర్శకత్వంలో విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మకుటం'. సముద్ర నేపథ్య కథాంశమిది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ తెరకెక్కిస్తున్న 99వ సినిమా ఇది. ఈ చిత్రంలో విశాల్ త్రిపాత్రాభినయంలో కనిపిస్తారని, హై ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతినందిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. శనివారం మూడు పాత్రల్లో ఒకటైన లింగా ఫస్ట్‌లుక్‌ని పరిచయం చేస్తూ 'రైజ్ ఆఫ్ లింగా' అనే పాటను విడుదల చేశారు. దీనిని విశాల్, సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ సంయుక్తంగా ఆలపించారు. దుషార విజయన్, అంజలి, తంబి రామయ్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, కథ: రవి అరసు, నిర్మాత: ఆర్.బి.చౌదరి, దర్శకత్వం: విశాల్.

# కూతురు క్లింకార ఫేస్ రివీల్ చేసిన రామ్ చరణ్..

## ఎంత ముద్దుగా ఉందో..



మెగా పవర్ స్టార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ - ఉపాసనల ముద్దుల కుమార్తె క్లీంకార కొణిదెల ముఖాన్ని చూడాలని మెగా అభిమానులతో పాటు ప్రేక్షకులంతా ఎంతోకాలంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెలబ్రిటీల పిల్లల ప్రైవసీని కాపాడాలనే ఉద్దేశంతో చరణ్ దంపతులు ఇప్పటివరకు క్లీంకార ఫేస్ కనిపించకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వచ్చారు. అయితే ఇప్పుడు క్లింకార పుట్టినరోజు కావడంతో రామ్ చరణ్, ఉపాసన కలిసి తమ ఫ్యామిలీ ఫోటోను సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. అందులో క్లింకార తల్లి దండ్రులతో కలిసి నవ్వుతూ కనిపించింది. ఇదిలా ఉంటే.. గతంలో బాలకృష్ణ హోస్టింగ్ చేసిన అన్ స్టాపబుల్ టాక్ షోలో రామ్ చరణ్ మాట్లాడుతూ.. క్లీంకారపై ఎలాంటి పబ్లిక్ ఒత్తిడి ఉండకూడదని, తను ఎప్పుడైతే సొంతంగా 'నాన్నా' అని పిలుస్తుందో అప్పుడే అధికారికంగా ప్రపంచానికి చూపిస్తానని సరదాగా చెప్పుకొచ్చారు.

కానీ ఆ తర్వాత తిరుమల శ్రీవారి దర్శన సమయంలో మెగా ప్రిన్సెస్ ఫోటోస్ నెట్టింట వైరల్ అయినప్పటికీ ఫేస్ మాత్రం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు ఉపాసన. ఇక ఇప్పుడు తమ చిన్నారి ఫోటోను స్వయంగా నెట్టింట షేర్ చేశారు రామ్ చరణ్, ఉపాసన దంపతులు. చిన్నారి క్లీంకార చాలా ముద్దుగా, క్యూట్‌గా ఉందంటూ మెగా ఫ్యాన్స్ ఈ ఫోటోలను షేర్ చేస్తూ నెట్టింట పండగ చేసుకుంటున్నారు. "అచ్చం అమ్మ ఉపాసనలాగే ఉంది", "మెగా ప్రిన్సెస్ సూపర్ క్యూట్" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

ఇటీవలే పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు రామ్ చరణ్. డైరెక్టర్ బుచ్చి బాబు సన దర్శకత్వం వహించిన ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఇప్పటి వరకు దాదాపు రూ.400 కోట్లకు పైగా వసూల్లు రాబట్టి బాక్సాఫీస్ రికార్డులు తిరగరాసింది. ఇందులో జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా..ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు.

# వాటే ఛేంజ్ భయ్యా..

సోషల్ మీడియాలో సినీతారలకు సంబంధించిన ఫోటోస్ తెగ వైరలవుతుంటాయి. నిత్యం ఏదోక త్రోబ్యాక్ పిక్చర్ నెట్టింట హల్చల్ చేస్తుంటుంది. తాజాగా ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం చక్కర్లు కొడుతున్న ఆ ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. అప్పుడప్పుడు, నటీనటులకు సంబంధించిన త్రోబ్యాక్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతుంటాయి. ప్రస్తుతం పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మాయిని మీరు గుర్తుపట్టారా.. ? ఈ నటి 2015లో మలయాళ చిత్రసీమలో కథానాయికగా పరిచయమయ్యారు . ఆమె మొదటి సినిమాకు దర్శకుడు అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించారు. ఆ సినిమా ద్వారా ఆమె దక్షిణాదిలో ఫేమస్ అయ్యారు. ఆ తర్వాత, ఆమె మలయాళ చిత్రసీమలో కథానాయికగా నటించి మెప్పించారు. ఆమె విజయ్ సేతుపతి సరసన తమిళ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేశారు. ఈ నటి మరెవరో కాదు, మలయాళ నటి మడోన్నా సెబాస్టియన్. మలయాళ చిత్ర పరిశ్రమ ద్వారా సినీ రంగ ప్రవేశం చేసి, ప్రస్తుతం సౌత్ ఇండియాలోనే టాలెంటెడ్ నటీమణులలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంది. 2015లో వచ్చిన బ్లాక్‌బస్టర్ మలయాళ చిత్రం 'ప్రేమమ్' ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు. ఈ సినిమాలో ఆమె పోషించిన 'సెలిన్' పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే కేరళలోనే కాకుండా తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో కూడా మంచి క్రేజ్ సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఇదే సినిమాను తెలుగులో రీమేక్ చేసినప్పుడు కూడా ఆమె తన పాత్రను తానే పోషించి ఇక్కడి ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు.మలయాళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత ఆమె తమిళ చిత్ర పరిశ్రమ వైపు అడుగులు వేశారు. విజయ్ సేతుపతి సరసన 'కాదలుం కడ పోగుం' సినిమాతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత విజయ్ సేతుపతితో కలిసి మరికొన్ని సినిమాల్లో నటించి లక్కీ జోడిగా పేరు తెచ్చుకున్నారు. ఇక ఆమె కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన చిత్రం దళపతి విజయ్ నటించిన 'లియో' (Leo). లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ భారీ యాక్షన్ చిత్రంలో విజయ్ సోదరిగా (ఎలిసా దాస్) నెగటివ్ షేడ్స్ ఉన్న పవర్‌ఫుల్ పాత్రలో నటించి మెప్పించారు. ఈ పాత్ర ఆమెకు సినిమా ఇండస్ట్రీలో మరింత పెద్ద గుర్తింపును తీసుకువచ్చింది. కేవలం నటనలోనే కాకుండా మడోన్నా ఒక అద్భుతమైన గాయని కూడా. ఆమె పలు ప్రైవేట్ ఆల్బమ్స్‌తో పాటు సినిమాల్లో కూడా పాటలు పాడారు. ప్రస్తుతం తమిళం, మలయాళం , తెలుగు భాషల్లో విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ తన సినిమా ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com**, **www.jayabheridaily.com**